క్లుప్తంగా

10వ తేదీ నుంచి అంకమ్మతల్లి కొలుపులు

నాగులుప్పలపాడు: మండల కేంద్రంలో అనాదిగా వస్తున్న వడ్డి రాజుల ఆరాధ్య దైవం అంకమ్మ తల్లి కొలుపులు మే 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గుంజి కొండయ్య, కమిటీ సభ్యులు తెలియజేశారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి అత్యంత వైభవోపేతంగా నిర్వహించే ఈ కొలుపులకు పొరుగు రాష్ట్రాలతో పాటు సుదూర ప్రాంతాలలో ఉన్న భక్తులు, భాగస్వాములు హాజరై కొలుపులను నిర్వహించాలని కోరారు.

ఉపాధిహామీ పనులపై సమీక్ష


ఉపాధిహామీసిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో సురేష్‌బాబు


సంతనూతలపాడు: ప్రతి గ్రామ పంచాయతీలో ఫారం పాండ్స్ పనులను గుర్తించాలని ఎంపీడీవో డీ సురేష్‌బాబు సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామ పంచాయతీలో ఫారం పాండ్స్ పనులను గుర్తించాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఈనెల 20వ తేదీ లోపు వీటిని పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు టార్గెట్ ప్రకారం ఉపాధి కూలీలు పనికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఉపాధి కూలీకి దినసరి వేతనం రూ.307 తగ్గకుండా కొలతలు ఇవ్వాలన్నారు. పెండింగ్ ఉన్న పశువుల నీటితొట్టెల నిర్మాణాలను వేను వెంటనే పూర్తి చేయించాలన్నారు. పశువుల షెడ్లలను సత్వరమే పూర్తి చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో. వాసంతి, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

దయగల పాలకుడు దామోదరం సంజీవయ్య


విజయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న నాయకులు

ఒంగోలు వన్‌టౌన్: దయగల పాలకుడు దామోదరం సంజీవయ్య అని రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్ అన్నారు. సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఒంగోలు ప్రకాశం భవన్ ఎదురుగా ఉన్న సంజీవయ్య విగ్రహానికి బుధవారం విజయకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవయ్య రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక ఉద్దండులు అని కొనియాడారు. సంజీవయ్య పుట్టిన పది రోజులకే తండ్రి చనిపోతే మేన మామల వద్ద విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించిన్న వ్యక్తి సంజీవయ్య అని అన్నారు. వృద్ధులకు మొట్టమొదటిగా పెన్షన్లను ఏర్పాటు చేసిన వ్యక్తి అని అన్నారు. దేశంలోనే చిన్న వయస్సులోనే ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. లంచవతారాలను నిర్మూలన చేసేందుకు ఏసీబీ వ్యవస్థను తీసుకువచ్చాడన్నారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్, జేఏసీ చైర్మన్ కొప్పోలు ఏడుకొండలరావు, శాంతారావు, పిల్లి మాల్యాద్రి తదతరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేకు రైతులు సహకరించాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ కిశోర్‌కుమార్

తర్లుపాడు: రెండో విడత భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ కే కిశోర్ కుమార్ కోరారు. మండలంలోని చెన్నారెడ్డిపల్లిలో భూ రీసర్వేపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. సుదీర్ఘ కాలంగా ఉన్న హద్దుల సమస్యలు సబ్‌డివిజన్, వారసత్వ భూముల పంపకాల్లో సమస్యలకు సర్వేలో పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. మండల సర్వేయర్ శ్రీవాణి, వీఆర్ఓ శివకాశి, గ్రామ సర్వేయర్లు కాశీమస్తాన్, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఆందోళన

మార్కాపురం: మండలంలోని బోడపాడు గ్రామానికి చెందిన నందిరెడ్డి ఓబుల్‌రెడ్డి కుటుంబ సభ్యులు తమ పొలం విషయంలో న్యాయం చేయాలని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పురుగుమందు డబ్బాలతో ఆందోళన చేశారు. తమ పొలాన్ని ఇతరులు ఆన్‌లైన్ చేయించుకున్నారని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ చిరంజీవి బాధితులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

వైభవంగా వాసవీ అమ్మవారి జయంతి వేడుకలు

చీమకుర్తి:

వాసవీ అమ్మవారి జయంతి వేడుకలు బుధవారం చీమకుర్తిలోని హరిహరక్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతితో పాటు వారి కుటుంబ సభ్యులు, చలువాది బదరీనారాయణ, నూనె సుబ్రహ్మణ్యం స్థానిక భక్తులు, మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరేశ్వరస్వామి వద్ద నుంచి అమ్మవారిని 102 కలశాలతో ఊరేగింపుగా మహిళలు హరిహరక్షేత్రం వద్దకు తీసుకొచ్చారు. తొలుత అమ్మవారికి విశేష పూజలతో పంచామృతాభిషేకాలను నిర్వహించి నూతన పట్టువస్త్రాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం లలిత సహస్ర నామార్చన, కుంకుమ పూజలు నిర్వహించారు.


అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు


హరిహర క్షేత్రంలో కలశాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

ముగిసిన కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు..

సంతనూతలపాడు: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద గల సీతారామస్వామి వారి నిత్య భజన మందిరంలో వేంచేసి ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి మహోత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి. ఉదయం అర్చకులు వావిలాల నాగసాయి కృష్ణశర్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. 20 మందికి పైగా మహిళలు ఈ పూజల్లో కూర్చున్నారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండ్లూరు శ్రీరామ భక్త భజన మహిళా బృందం గురు స్వామి లింగిశెట్టి రామాంజనేయులు వారి పర్యవేక్షణలో భక్త గేయాలు ఆలపించారు. ఆర్యవైశ్య మహిళలు చే వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సంతనూతలపాడు పురవీధుల్లో రాత్రి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్కే మాబు సుభాని, పలువురు వీఆర్వోలు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు దుంపా యలమందా రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు వేమా మల్లేశ్వరరావు, సెక్రటరీ పబ్బిశెట్టి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు శిఖాకొల్లి సత్యనారాయణ, కోశాధికారి వేమా చిన వెంకట కృష్ణారావు కమిటీ సభ్యులు వేడుకలను పర్యవేక్షించారు.

చందన అలంకరణలో దర్శనమిచ్చిన వాసవీమాత..

ఒంగోలు మెట్రో: నగరంలోని గాంధీ రోడ్‌లో వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు భక్తులు చందన అలంకరణలో దర్శనమిచ్చారు. బుధవారం వాసవీ క్లబ్, మహిళా విజన్ కేజీఎఫ్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి లక్షమల్లెలార్చన నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన మహిళలు భక్తి పూర్వకంగా నిర్వహించారు. ముందుగా దేవస్థానం నుంచి గాంధీ రోడ్డు దక్షిణం బజారు, ఏనుగు చెట్టు వీధి, పప్పు బజారు మాడవీధుల్లో మల్లెలను ఊరేగింపుగా ఆలయ సన్నిధికి తీసుకువచ్చారు. సాయంత్రం ఏడు గంటలకు ఆలయ అర్చకులు అమ్మవారికి చందన అలంకరణ అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వాసవి కోలాట భజన మండలి సభ్యుల చేత కోలాట నర్తనం, గుడి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ సభ్యులు, పాల్గొని పర్యవేక్షించారు.


హరిహర క్షేత్రంలో కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు


ఎస్ఎన్‌పాడులో కన్యకా పరమేశ్వరి మాత పూజల్లో పాల్గొన్న భక్తులు

దాహం తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అంజిరెడ్డి, నాయకులు

రాజుపాలెం (కొత్తపట్నం):

అధిక ఉష్ణోగ్రతలు పెరిగినందున ప్రజలు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించామని ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు లంకపోతు అంజిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రాజుపాలెం గ్రామం బస్టాండ్ సెంటర్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ వేసిలో అధిక ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, మంచి నీరు ఎక్కువగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందువలన గ్రామ ప్రజలు, బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ప్రజలకు, మంచినీరు, మజ్జిగ అందించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు మాజీ చైర్మన్, ఎంపీటీసీ సభ్యుడు ఆళ్ల రవీంద్రారెడ్డి, సర్పంచ్ భర్త కొండూరి గోవిందు, పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోళ్ల కృపారావు, యూత్ అధ్యక్షుడు ద్వారం హేమంత్ రెడ్డి, నాగరాజు, కొల్లూరి సంజీవరావు, సామంతుల చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు మెంబర్ షేక్ జిలాని, ఎం.నాంచార్లు, వాయల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రభ ఏర్పాటుకు సన్నాహకాలు


ప్రత్యేక పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


విద్యుత్ ప్రభ ప్రాంగణంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

చీమకుర్తి రూరల్: ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన వార్షిక తిరునాళ్లలో విద్యుత్ ప్రభల ఏర్పాటుకు వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. మండలంలోని కూనంనేనివారిపాలెం గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన 24వ వార్షికోత్సవ తిరునాళ్ల 14వ తేదీన జరగనున్నాయి. ఈ సందర్భంగా విద్యుత్ ప్రభ ఏర్పాటుకు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ వేమా శ్రీనావాసరావు, నాయకులు సమావేశం నిర్వహించారు. నాయకులు ముందుగా ప్రసన్నాంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ సీపీ విద్యుత్ ప్రభ ఏర్పాటు చేసే ప్రాంగణంలో నాయకులు పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పమిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2029లో అధికారంలోకి వచ్చేది వైఎస్సార్ ప్రభుత్వమేనని, అందుకు నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు యర్రగుంట్ల వసంతరావు, మోహన్ రావు, వేముల బాలకృష్ణ, నల్లూరి నారాయణ రావు, గోరంట్ల శ్రీనావాసరావు, రామకృష్ణ, పారాబత్తిన పేరయ్య, వేమా యలమందయ్య, శింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం అభినందనీయం

ఒంగోలు సిటీ: మెగా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. బుధవారం ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్, కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం మండలం సర్వేరెడ్డిపాలెంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. శిబిరంలో దాదాపు 200 మంది గ్రామస్తులు వైద్యసేవలు వినియోగించుకున్నారు. షుగర్, బీపీ, గుండె, గ్యాస్ట్రబుల్, ఎముకలు, కీళ్లు, నరాలు, స్త్రీ సంబంధిత, కంటి సంబంధిత పరీక్షలు ఉచితంగా చేశారు. పరీక్షలు చేసి అవసరం అయిన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక సేవ కూడా అలవాటు పడేలా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఎన్ఎస్ఎస్ ద్వారా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి చెప్పారు. ఎన్ఎస్ఎస్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా నిర్వహిస్తామని విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి అన్నారు. ఈ శిబిరంలో కిమ్స్‌కి చెందిన డాక్టర్ అశోక్ కుమార్ (గ్యాస్ట్రో), డాక్టర్ లక్ష్మీ శ్వేత (జనరల్ మెడిసిన్), డాక్టర్ ఉదయ్ కుమార్ (ఆర్థో), డాక్టర్ ఆనంద యాదవ్ (కార్డియాలజీ), డాక్టర్ రామాంజనేయులు (జనరల్ మెడిసిన్) తమ సేవలు అందించారు. కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, హెడ్ డాక్టర్ వాసుబాబు, పీవోలు శిరీష, వేణుగోపాల్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ పి.సుబ్బారావు, పంచాయతీ సెక్రటరీ భాగ్యలక్ష్మి, హెచ్ఎం రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో పరీక్షల కోసం వచ్చిన గ్రామస్తులు

వసతి గృహ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ఒంగోలు వన్‌టౌన్: జిల్లాలోని ప్రభుత్వ సాంఘిక, సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజినేయస్వామి పురస్కారాలను ప్రదానం చేశారు. పురస్కారాలు అందుకున్న వారిలో పీసీపల్లి వసతి గృహాని చెందిన గుత్తికంటి సుదర్శన్ చరణ్ 580 మార్కులతో రాష్ట్రస్థాయిలో 7వ స్థానం, మార్కాపురం బాలికల వసతి గృహానికి బీ మహాలక్ష్మి 578 మార్కులతో రాష్ట్రస్థాయిలో 9వ స్థానం, పీసీపల్లి బాలుర వసతి గృహానికి చెందిన మోనిత్ 577 మార్కులతో రాష్ట్రస్థాయిలో 10వ స్థానం, పీ తిరుపతిరావు 575 మార్కులతో జిల్లా టాపర్‌గా అవార్డులు అందుకున్నారు. గిద్దలూరు మండలం ముండ్లపాడులో సాంఘిక సంక్షేమ వసతి గృహంలో 33 మంది విద్యార్థులకుగాను అందరూ ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 17 మంది విద్యార్థులు 500 మందికిపైగా మార్కులు సాధించారు. వసతి గృహ సంక్షేమ అధికారి బీ ఆంజనేయరెడ్డి ఉత్తమ వసతి గృహ సంక్షేమ అధికారిగా అవార్డు అందుకున్నారు. యర్రగొండపాలెం కళాశాల వసతి గృహానికి చెందిన ఎం నవ్యబాయి 961 మార్కులతో జిల్లా మొదటి స్థానం, కంభం కళాశాల వసతి గృహానికి చెందిన బడిపాటి సతీష్ 929 మార్కులతో, వలపర్ల అగస్టిన్ 914 మార్కులతో టాపర్లుగా అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డీడీ ఎన్ లక్ష్మా నాయక్ ఉత్తమ పురస్కారాలు అందుకున్న వసతి గృహ అధికారులను, సహాయ సంక్షేమ అధికారులను అభినందించారు.


పురస్కారాలు అందిస్తున్న మంత్రి డోలా

బకాయి డబ్బులు ఇవ్వాలంటూ నిరసన

ఒంగోలు టౌన్: నగర శివారులోని ఒక విల్లాకు మట్టి తోలిన డబ్బుల తాలుకు బకాయి ఇవ్వాలంటూ కుటుంబంతో సహా నిరసనకు దిగడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. నగర శివారులోని వెంగముక్కలపాలెం రోడ్డులో ఉన్న ఒక విల్లాకు టిప్పర్లతో పాటు ఒక జేసీబీతో మట్టి తోలిన డబ్బులను యజమాని కుందా భాస్కర్ రెడ్డి ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని ఆరోపిస్తూ వెంగముక్కలపాలెం గ్రామానికి చెందిన దుగ్గిరాల అజయ్‌కుమార్ కుటుంబ సభ్యులతో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బాధితుడు అజయ్ కుమార్ మాట్లాడుతూ.. విల్లాకు మొత్తం రూ.1 కోటి వరకు పనులు చేశానని, రూ.40 లక్షల వరకు చెల్లించి మిగతా రూ.60 లక్షలు ఇవ్వకుండా తప్పించుకొని తిరుగుతున్నారని ఆరోపించాడు. డబ్బులు లేక వాయిదాలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కంపెనీవారు తన లారీలను కూడా తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వకపోతే ఆత్మహత్యే శరణ్యమని చెప్పాడు. తన వెంట పురుగుల మందు తెచ్చుకోవడంతో విల్లా వద్ద కాసేపు ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది.

శాస్త్రోక్తంగా విశ్వశాంతి మహాయజ్ఞం


విశ్వశాంతి మహా యజ్ఞం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

ఒంగోలుమెట్రో: బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాల సందర్భంగా శాస్త్రోక్తంగా విశ్వశాంతి మహాయజ్ఞం జరిపించారు. బుధవారం నగరంలో పలు దేవాలయాల్లో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన నిర్వహించారు. రంగారాయుడు చెరువు వద్ద గల గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం, కర్నూలు రోడ్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం, శ్రీరామ్ కాలనీలోని బ్రహ్మంగారి మందిరం, మంగమూరు డొంక అచలానంద ఆశ్రమం, కర్నూలు రోడ్డు విరాట్‌నగర్ బ్రహ్మంగారి మందిరంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అచలానంద ఆశ్రమం వద్ద శాస్త్రోక్తంగా విశ్వశాంతి మహాయజ్ఞాన్ని పరిపూర్ణ సిద్ధానంద స్వామి, భక్తులు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోనుగుంట వెంకట నాగ బ్రహ్మాచారి నూతలపాటి వెంకట శేషాచార్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అల్లూరి ధైర్యసాహసాలు స్ఫూర్తిదాయకం


అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మండల పరిషత్ సిబ్బంది

చీమకుర్తి రూరల్: అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వారికి చూపించిన ధైర్యసాహసాలు స్ఫూర్తిదాయకం అని ఇన్‌చార్జ్ ఎంపీడీవో వీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య చరిత్రలో అతను ఒక మహోజ్వల శక్తి అని, ఇతను జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక ఆయుధం అన్నారు. కార్యక్రమానికి ముందు సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ అజిత, పీఆర్ ఏఈ సునీల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యంత్ర పరికరాలు పంపిణీ

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాలకు చెందిన 99 మంది రైతులకు బుధవారం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. మార్కాపురంలోని ఏడీఏ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఏడీఏ బాలాజీ నాయక్, ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

ఒంగోలు సిటీ: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారా మంచి గుర్తింపు,ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఏకేవీకే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కారుమూడి రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నేచర్ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఒంగోలులోని ఏకేవీకే కళాశాలలో ప్రఖ్యాత కవి, రచయిత, తత్వవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి నిర్వహించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధిక మార్కులతో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 'విద్యావ్యాప్తికి రవీంద్రనాథ్ ఠాగూర్ చేసిన కృషి' అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దరిమడుగు రాజశేఖర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ రామిరెడ్డి

సముద్రతీర ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలి


మత్స్యకారులకు, మెరైన్ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న సీఐ

కొత్తపట్నం: సముద్ర మార్గాన ముష్కరులు ఎప్పుడైనా వచ్చి దాడి చేయవచ్చని.. మనమందరం అప్రమత్తంగా ఉండాలని కోస్టల్ సెక్యూరిటీ సీఐ సాంబశివరావు అన్నారు. మండలంలోని కే పల్లెపాలెం గ్రామంలో మత్స్యకారులకు, గ్రామ పెద్దలు, కాపులు, సాగర్ మిత్రలకి గ్రామ విజిలెన్స్ కమిటీ సభ్యులతో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తీరంలో, సముద్రంలో అనుమానితులు ఎవరైనా కనిపిస్తే మెరైన్ టోల్ ఫ్రీ నంబర్ 1093కు, స్టేషన్ నంబర్ 93929 14742 ఫోన్ చేసి సమాచారం తెలపాలని కోరారు. సముద్ర స్నానాలకు వచ్చే వారిపై కూడా నిఘా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మెరైన్ ఎస్సై పీ సుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.